Sri Sathya Sai Seva Organisations
Andhrapradesh

State President

Sri Sathya Sai Saran,
MIG-8, APHB Colony,
Old Srikakulam
Srikakulam-532001,
Andhrapradesh

---

సర్క్యులర్ నెం.**002**/ఎస్. పి/ఏ పీ    తేదీ . **12.02.2022**

**ఓం శ్రీ సాయిరాం**

## శ్రీ సత్యసాయి జ్ఞానయజ్ఞం

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి రాబోయే 100వ జన్మదినోత్సవ వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే మన సంస్థాగత కార్యక్రమములను నిర్ణయించుకొని పటిష్ట పరచవలసి ఉన్నది. మనం చేసే ప్రతికార్యక్రమం స్వామి నిర్దేశించిన విధంగా | మనసా-వాచా-కర్మణా| ఆచరిస్తూ స్వీయ పరివర్తన కొరకు కృషి చేస్తూ స్వామీ అనుగ్రహానికి పాత్రులమవుదాము.

స్వీయ పరివర్తనకొరకు చేసే సాధన మార్గంలో "ఆరోగ్యకరమైన ఆలోచనలు," "ఆదర్శ వంతమైన కర్మలు " మరియు "ఆనంద జనితమైన మాటలు " ఈ మూడింటిని ఆచరణాత్మకం చేసే సాధనా ప్రయత్నమే - " శ్రీ సత్యసాయి జ్ఞానయజ్ఞం."

ఇంతటి మహత్తరమైన "శ్రీ సత్యసాయి జ్ఞానయజ్ఞం" అనే కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అత్యంత భక్తి,శ్రద్ధలతో నిర్వహించుకోవాలని స్వామి వారి ప్రేరణతో నిర్ణయించటమైనది. ఈ కార్యక్రమం నిర్వహించుటకు సుమారు 1 గం.30 ని.లు సమయం పట్టును.

శ్రీ సత్యసాయి సేవాసంస్థల జాతీయ ఆధ్యాత్మిక సమన్వయ కర్తయైన శ్రీ.మురళి ఝూఝు గారు ఈ జ్ఞానయజ్ఞ కార్యక్రమము పూర్తివివరాలను ఇందులో పొందుపరచిన 11 విధములైన యజ్ఞముల ను గూర్చి విపులంగా చర్చించి,ఈ ప్రణాళిక కు ఎంతో ఆనందించి, మన సభ్యులు యావన్మంది దీనిని ఆచరించి,తోటివారిచేత ఆచరిపజేసి,శ్రీ సత్యసాయీశుని కృపకు పాత్రులు కావలసి వున్నదని ప్రశంసించారు.

**ఈ జ్ఞానయజ్ఞం కార్యక్రమంలో** 11 **అంశాలు పొందుపరచబడినాయి.**

**అవి :** 1) **ప్రణవ యజ్ఞం** 2) **మహా గాయత్రి మంత్ర యజ్ఞం** 3) **ధ్యాన యజ్ఞం** 4) **అర్చనా యజ్ఞం** 5) **లిఖిత నామ జప యజ్ఞం** 6) **తపోవన పారాయణ యజ్ఞం** 7) **సంకీర్తనా యజ్ఞం** 8) **శ్రవణ యజ్ఞం** 9) **జ్ఞాన యజ్ఞం** 10) **సేవా యజ్ఞం** 11) **కర్పూర హోమ యజ్ఞం.**

**ఈ అంశాలు భక్తుల ఇళ్ళ వద్ద నిర్వహించుటకు ప్రతి జిల్లా నుంచి కనీసం** 5-10 **మందికి తగ్గకుండా "శ్రీ సత్యసాయి మెస్సెంజర్ స్ ను తయారు చే యవలసిన అవసరం ఉన్నది. ఇందుకొరకు జిల్లా అధ్యక్షులు జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ సహాయంతో ఈ శ్రీ సత్యసాయి మేసేంజేర్స్ గా ఉండే వాళ్ళను ఎంపిక చేసి వారి పేరు, అడ్రస్, సెల్ నెంబర్ మొదలైన వివరాలను రాష్ట్ర ఆధ్యాత్మిక సమన్వయకర్తలైన శ్రీ** B.V.S.T. **శాయి- సెల్:** 9849084195 **(పురుషుల వివరాలు) మరియు కుమారి సాయి అరుణ - సెల్:** 9866623706 ( **మహిళల వివరాలు) గార్లకు పంపించవలసింది. మేసేంజేర్స్ గా ఉండేవారికి ముందుగా ఈ విషయంలో అనుభవజ్ఞులైన వారిచే ట్రైనింగ్ ఇప్పించబడును. తర్వాత వారు** 40 **రోజులు దీక్షగా ఈ జ్ఞానయజ్ఞం లోని పదకొండు కార్యక్రమాలను స్వయంగా నిర్వహించి వారికి ఇవ్వబడే కిట్ ని ఉపయోగించి భక్తుల ఇళ్ళ వద్ద ఈ "శ్రీసత్యసాయి జ్ఞానయజ్ఞం" నిర్వహించవలసి ఉంటుంది.**

**ఈ కార్యక్రమం త్వరలో మొదలుపెట్టవలసి ఉన్నది కనుక జిల్లా అధ్యక్షులు వీలైనంత త్వరగా మేసేంజేర్స్ పేర్లు పంపించవలసింది.**

సదా... శ్రీ సత్యసాయి భగవానుని సేవలో



**(R.లక్ష్మణరావు)**

**రాష్ట్ర అధ్యక్షులు**

Mobile : **9440168606** Mail Id : **sp.ap@ssssoindia.org & rlaxmanarao@rediffmail.com**